పాఠశాలల్లో బతుకమ్మ సంబురాలు



ఆర్మూర్‌టౌన్: జెంటిల్‌కిడ్స్ పాఠశాలలో..



బోధన్‌టౌన్: ఇందూర్ ప్రైమరీ పాఠశాలలో బతుకమ్మ ఆడుతున్న చిన్నారులు, ఉపాధ్యాయులు



పెర్కిట్: ప్రజ్ఞ పాఠశాలలో..

ఆర్మూర్, బోధన్, బాల్కొండ పరిధిలోని పలు ప్రయివేటు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో సోమవారం బతుకమ్మ సంబురాలు మొదలయ్యాయి. ఈ సందర్భంగా రంగు రంగుల పూల బతుకమ్మలను పేర్చి లయబద్ధంగా బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలాడారు. అనంతరం స్థానిక చెరువులు, కుంటలలో నిమజ్జనం చేశారు. పాఠశాలల్లో బతుకమ్మ పండుగ విశిష్టత గురించి ఉపాధ్యాయులు వివరించారు. – సాక్షి నెట్‌వర్క్



ముప్కాల్ మండలం రెంజర్ల విజ్ఞాన్ పాఠశాలలో..



కోటగిరిలో..



సాలూర మండల కేంద్రంలోని ప్రజ్ఞశ్రీ హైస్కూల్‌లో..



బోధన్ పట్టణంలోని తట్టికోట్ ప్రభుత్వ పాఠశాలలో..



నందిపేటలో పూల బతుకమ్మను తయారు చేస్తున్న మహిళా ఉపాధ్యాయులు, విద్యార్థులు



ఎడపల్లి వాగ్దేవి పాఠశాలలో..

క్లుప్తంగా

న్యాయవాదికి అవార్డు



బోధన్: బోధన్ మండలంలోని ఖండ్‌గావ్‌కు చెందిన హైకోర్టు యువ న్యాయవాది దినేష్ పాటిల్ జాతీయ స్థాయి భారతీయ రత్న అవార్డు–2024 అందుకున్నారు. పూణే నగర కేంద్రానికి చెందిన గ్లోబల్ ఫౌండేషన్ బిలీవ్ ఎడ్యుకేషన్ ప్రైవేట్ వారు దినేష్ పాటిల్ సామాజిక, న్యాయ సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేశారు. ఆదివారం రాత్రి పూణేలో ఈ అవార్డును అందుకున్నట్లు దినేష్ పాటిల్ తెలిపారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

రుద్రూర్: కోటగిరి జెడ్పీహెచ్‌ఎస్‌లో మధ్యాహ్న భోజనాన్ని సోమవారం తహసీల్దార్ గంగాధర్ పరిశీలించారు. నాణ్యమైన భోజనం విద్యార్థులకు పెట్టాలని సూచించారు. ఆర్ఐ సయ్యద్ హుస్సేన్ తదితరులున్నారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి



ఆర్మూర్‌టౌన్: మున్సిపల్ పరిధిలో కబ్జాకు గురైన ప్రభుత్వ భూములను కాపాడాలని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మహిపాల్ కోరారు. పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి మున్సిపల్ కమిషనర్ రాజు వినతి పత్రం అందజేశారు. నేతలు ప్రేమ్ కుమార్, ఉమేష్, సుభాష్, నిశాంత్, గంగాధర్ పాల్గొన్నారు.

మా ఊరు స్వచ్ఛంద సేవా సంస్థ అధ్యక్షుడిగా రాంచందర్



పెర్కిట్(ఆర్మూర్): ఆలూర్ మండల కేంద్రంలో సోమవారం మా ఊరు స్వచ్ఛంద సేవా సంస్థ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా గాండ్ల రాంచందర్, ప్రధాన కార్యదర్శిగా గుండ అరుణ్ కుమార్, ఉపాధ్యక్షుడిగా గాండ్ల రమేష్, కోశాధికారిగా కందాల వెంకట్ రమణ, సంయుక్త కార్యదర్శిగా బోబిడే లక్ష్మీ నారాయణ, ముఖ్య సలహాదారులుగా గోవింద్ గంగన్న, జుగ్గే రమేశ్ ఎన్నికయ్యారు. నాయకులు మర్కంటి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

కేబినెట్ నిర్ణయం హర్షణీయం

పెర్కిట్(ఆర్మూర్): స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరికంటే అధిక సంతానం కలిగిన వారు పోటీ చేసే అవకాశం కల్పిస్తూ రాష్ట్ర మంత్రి వర్గం తీసుకున్న నిర్ణయం అభినందనీయమని 1995 చట్టం రద్దు కమిటీ రాష్ట్ర కార్యదర్శి, ఆలూర్ మండలం దేగాం గ్రామానికి చెందిన ఇట్టెడి లింగా రెడ్డి అన్నారు. ఇద్దరికంటే అధిక సంతానం కలిగి రాజకీయంగా ప్రజలకు సేవ చేయాలనుకునే వారు కమిటీగా ఏర్పడి ఇటీవల మంత్రి సీతక్కతో పాటు నాయకులకు వినతి పత్రాలు అందజేశారు. ఎట్టకేలకు మంత్రివర్గ సమావేశంలో నిబంధలను సడలిస్తూ పోటీ చేసే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మంత్రులకు ధన్యవాదాలు తెలియజేశారు.

పచ్చదనం, పరిశుభ్రతపై శ్రద్ధ పెట్టాలి

మాక్లూర్: మాక్లూర్ ఎంపీడీవోగా ట్రైనీ ఐఏఎస్ సంకేత్ కుమార్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం అన్ని శాఖల ప్రభుత్వ కార్యాలయాలను పరిశీలించారు. వ్యవసాయ, విద్య, పలు శాఖల అధికారులను సమావేశపరిచి సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో పచ్చదనం పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధవహించాలని పంచాయితీ కార్యదర్శులను ఆదేశించారు. అనంతరం అధికారులు, ఇతర సిబ్బంది సంకేత్‌కుమార్‌ను సన్మానించారు. ఎంపీవో టి.శ్రీనివాస్, తహసీల్దార్ శేఖర్, ఇరిగేషన్ ఏఈ దివ్య భారతి, డీఈ గంగారాం తదితరులున్నారు.

సబ్ కలెక్టర్‌ను కలిసిన దళిత ఐక్యవేదిక నాయకులు



బోధన్‌టౌన్(బోధన్): బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోను సోమవారం దళిత ఐక్యవేదిక నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. నాయకులు విద్యాసాగర్, రేకం దాసు, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ గంగారాం, గంధం రాజేష్, రామకృష్ణ, బాలరాజు, నాగురావు, రాజు పాల్గొన్నారు.

విజయోత్సవ ర్యాలీ

కమ్మర్‌పల్లి: చౌట్‌పల్లి, కోనసముందర్ గ్రామాల్లో సోమవారం విద్యార్థులు విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఇటీవల నిర్వహించిన మండల అంతర పాఠశాలల క్రీడా పోటీల్లో కోనసముందర్ జెడ్పీహెచ్ 8 షీల్డులు, చౌట్‌పల్లి జెడ్పీహెచ్‌ఎస్ 9 షీల్డులు సాధించాయి. సాధించిన షీల్డులతో గ్రామంలో విజయోత్సవ ర్యాలీలు నిర్వహించారు. ఎంఈవో ఆంధ్రయ్య, హెచ్ఎం మధుపాల్, వీడీసీ అధ్యక్షుడు కాంతి సాయన్న తదితరులున్నారు.

అభివృద్ధి పథంలో సాలూర సొసైటీ



మాట్లాడుతున్న సాలూర సొసైటీ చైర్మన్ జనార్దన్

బోధన్: రైతుల సంపూర్ణ సహకారంతో సొసైటీ అభివృద్ధి పథంలో ముందుకెళ్తోందని సాలూర సొసైటీ చైర్మన్ అల్లె జనార్దన్ అన్నారు. సోమవారం సాలూర సొసైటీ మహాజన సభను చైర్మన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదాయ వ్యయాలు, వ్యాపార వివరాలు, లాభ నష్టాలను సీఈవో బస్వంత్‌రావు పటేల్ చదివి వినిపించారు. మహాజన సభ పలు తీర్మానాలను ఆమోదించింది. సొసైటీ ద్వారా పురుగు మందుల స్ప్రే కోసం డ్రోన్ పరికరాన్ని కొనుగోలు చేయాలని తీర్మానించారు. వైస్ చైర్మన్ సందీప్ రెడ్డి, డైరెక్టర్లు పాల్గొన్నారు.

బోనస్ వెంటనే ఇప్పించాలి

వర్ని: ప్రభుత్వం ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత క్వింటాలుకు ఇచ్చే రూ.500 బోనస్ వెంటనే ఇప్పించే విధంగా అధికారులు, ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని చందూరు సొసైటీ సభ్యులు మహాజనసభలో తీర్మానం చేశారు. సోమవారం చందూర్ సొసైటీ మహాజనసభ విండో చైర్మన్ అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. సహకార సంఘ భవనానికి ప్రహరీ నిర్మాణం చేపట్టాలని సమావేశంలో తీర్మానించారు. ఎన్డీసీసీబీ బ్యాంక్ మేనేజర్ సుధాకర్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

రుణమాఫీ చేసి బోనస్ చెల్లించాలి

రెంజల్(బోధన్): షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీతో పాటు వరి క్వింటాలుకు రూ.500 బోనస్ అందించాలని నీలా సొసైటీ మహాజన సభలో రైతులు ఏకగ్రీవంగా తీర్మానించారు. సొసైటీ చైర్మన్ ఇమాంబేగ్ అధ్యక్షతన సోమవారం కార్యాలయంలో మహాజన సభ నిర్వహించారు. విండో సీఈవో రాందాస్ ఆదాయ, వ్యయాలను ముందుగా సభలో రైతులు దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం పలు తీర్మానాలు చేశారు.

సంక్షిప్తం

అథ్లెటిక్స్‌లో నందిపేట విద్యార్థుల ప్రతిభ

నందిపేట్(ఆర్మూర్): జిల్లా కేంద్రంలోని రాజారాం స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్‌లో నందిపేటలోని నియో లిటిల్ ఫ్లవర్ పాఠశాలకు చెందిన సిద్ధు మొదటి స్థానం(పరుగు పందెం)లో నిలిచి బంగారు పతకం సాధించాడు. అలాగే లాంగ్‌జంప్‌లో మూడో స్థానం సాధించాడు. బాలికల విభాగంలో షర్మస్ సుల్తానా పరుగు పందెంలో సిల్వర్ మెడల్, శ్రీనిధి కాంస్య పతకాలు సాధించారు. సిద్ధు నాయక్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు, కరస్పాండెంట్ అరుణ్, ప్రిన్సిపాల్ రవికిరణ్, విజేతలను అభినందించారు.

ఎంబీబీఎస్‌లో నందిపేట విద్యార్థికి ర్యాంకు

నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రానికి చెందిన నేరెళ్ల శ్రీకర్‌గౌడ్ ఎన్‌టీఏ ఎంట్రన్స్ పరీక్షలో అత్యుత్తమ ర్యాంకు సాధించాడు. 664 మార్కులతో 289 రాష్ట్ర ర్యాంకును సాధించాడు. గాంధీ మెడికల్ కళాశాలలో ఎంబీబీఎస్ సీటు సాధించాడు.

ఎస్జీటీలో గగన్‌కు మూడో ర్యాంక్



బోధన్: తెలంగాణ డీఎస్సీ ఆన్‌లైన్ పరీక్ష ఫలితాలను ప్రభుత్వం సోమవారం విడుదల చేసింది. సాలూర మండల కేంద్రానికి చెందిన యాచారం గగన్ ఎస్జీటీ(సెకండరీ గ్రేడ్ టీచర్) తెలుగు మీడియం విభాగంలో జిల్లా మూడో ర్యాంక్ సాధించాడు. బీఏ, బీఎడ్, డీఎడ్ పూర్తి చేసిన గగన్ 4ఏళ్లుగా స్వగ్రామంలో విద్యార్థులకు ట్యూషన్ చెబుతూ డీఎస్సీకి ప్రిపేరయ్యాడు.

వినీలకు 8వ ర్యాంకు



రుద్రూర్: కోటగిరి మండల కేంద్రానికి చెందిన హంగర్గా వినీల డీఎస్సీ ఫలితాల్లో ఎస్‌జీటీలో జిల్లా స్థాయిలో 8వ ర్యాంకు సాధించింది. కోటగిరి మాజీ సర్పంచ్ హంగర్గ స్వరూప, దివంగత విలేకరి హంగర్గ గంగాధర్ కుమార్తె వినీల.

బలమైన ఉద్యమాలను నిర్మిద్దాం

ఆర్మూర్: స్వర్ణోత్సవాల స్ఫూర్తితో బలమైన ఉద్యమాలను నిర్మించి విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం పోరాడదామని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు ఎం.నరేందర్ పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లోని ఉస్మానియా యూనివర్సిటీ ఠాగూర్ ఆడిటోరియంలో నిర్వహిస్తున్న పీడీఎస్‌యూ స్వర్ణోత్సవ సభకు ఆర్మూర్ పట్టణం నుంచి పీడీఎస్‌యూ నాయకులు సోమవారం తరలి వెళ్లారు.

ఐపీఈతో ఒప్పందం

ఆర్మూర్‌టౌన్: ఆర్మూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని వాణిజ్య శాస్త్ర విభాగం, హైదరాబాద్‌లోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్(ఐపీఈ)తో హైదరాబాద్‌లో అవగాహన ఒప్పందం చేసుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వేణు ప్రసాద్ తెలిపారు. ఈ ఒప్పందం ద్వారా కళాశాల విద్యార్థులకు, అధ్యాపకులకు పరిశోధనలకు సంబంధించి, సిలబస్‌లో మార్పులు చేర్పులు, ఇంటర్న్‌షిప్‌కు అవకాశం వుంటుందన్నారు. కళాశాల ప్రతినిధులుగా వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి డాక్టర్ లింగన్న, ఐపీఈ డైరెక్టర్ శ్రీనివాసమూర్తి, ప్రొఫెసర్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలి

ఆర్మూర్‌టౌన్: రైతు చట్టాలను రద్దు చేయాలని ఐఎఫ్‌టీ యూ జిల్లా ప్రధాన కార్యదర్శి దాసు డిమాండ్ చేశా రు. ఐఎఫ్‌టీయూ జాతీయ కమిటీ పిలుపుమేరకు సోమవారం చలో హైదరాబాద్ కార్యక్రమానికి ఆ ర్మూర్ నుంచి అధిక సంఖ్యలో కార్మికులు బయలుదేరారు. నాయకులు శివాజీ, మణెమ్మ, అనిత, ప ద్మ, దివ్య, తదితరులు పాల్గొన్నారు.

రైతులందరికి రుణమాఫీ వర్తింపజేయాలి



రుద్రూర్: రైతులందరికి రూ. 2 లక్షల పంట రుణమాఫీ త్వరగా చేయాలని కోరుతూ సోమవారం రుద్రూర్ సింగిల్ విండో మహాజన సభ తీర్మానించింది. రుద్రూర్ సింగిల్ విండో మహాజన సభ విండో చైర్మన్ బి.సంజీవరెడ్డి అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. విండో వైస్ చైర్మన్ తొంట శంకర్, సీఈవో లక్ష్మణ్, డైరక్టర్లు పాల్గొన్నారు.

ఘనంగా సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

ఎడపల్లి(బోధన్): మండల కేంద్రంలోని షిరిడి సాయిబాబా ఆలయ 14వ వార్షికోత్సవంతో పాటు శ్రీ సద్గురు సచ్చిదానంద స్వామి 20వ వార్షికోత్సవం సోమవారం ప్రారంభమయ్యాయి. వార్షికోత్సవ వేడుకలు అక్టోబర్ 2న ముగుస్తాయని సాయిబాబా ఆలయ వ్యవస్థాపకులు వెంకటేశ్వర శర్మ తెలిపారు. ఈ సందర్భంగా భక్తి గీతాలను ఆలపించారు.

బాధితునికి సెల్‌ఫోన్ అప్పగింత

రుద్రూర్: బోధన్ మండలం సంగెం గ్రామానికి చెందిన నవీన్ సెల్‌ఫోన్ ఈ నెల 18న రుద్రూర్ మండలం సులేమాన్‌నగర్‌లో పోయింది. దీంతో నవీన్ రుద్రూర్ పోలీస్‌స్టేషన్ ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ పోర్టల్ ద్వారా ట్రేస్ చేసి సోమవారం బాధితునికి ఫోన్ అప్పగించినట్లు ఎస్సై సాయన్న తెలిపారు.

ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

వర్ని: విద్యార్థులు భవిష్యత్తు ప్రణాళిక కోసం ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని బంగారు తల్లి స్వచ్ఛంద సంస్థ అసోసియేట్ నవనీత, మహేందర్‌లు అన్నారు. సోమవారం వర్ని మండల కేంద్రంలోని ప్రభుత్వ హైస్కూల్లో ప్రేరణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు సూచనలు అందజేశారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసించి గురువులు, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలని కోరారు.

నేడు సోయా కొనుగోలు కేంద్రం ప్రారంభం

వేల్పూర్: వేల్పూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ వద్ద మంగళవారం సోయాబీన్ కొనుగోలు కేంద్రాన్ని మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ప్రారంభిస్తున్నట్లు డీసీసీబీ చైర్మన్ కుంట రమేశ్‌రెడ్డి సోమవారం తెలిపారు. రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ మార గంగారెడ్డి, రాష్ట్ర సహకార యూనియన్ చైర్మన్ మానాల మోహన్‌రెడ్డి, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ చైర్మన్ ఈరవత్రి అనిల్, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి, బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌ఛార్జి ముత్యాల సునీల్‌కుమార్ అతిథులుగా పాల్గొని కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తారని చెప్పారు. సోయాబీన్‌కు మద్దతు ధర రూ. 4892 చెల్లిస్తామన్నారు.

ఎమ్మెల్యే మాతృమూర్తికి నివాళులు



వేల్పూర్: మండల కేంద్రంలో సోమవారం బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి మాతృమూర్తి మంజులమ్మ సంవత్సరికంలో పలువురు నాయకులు పాల్గొన్నారు. ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, హన్మంత్ సింధే, జాజుల సురేందర్, డీసీసీబీ చైర్మన్ కుంట రమేశ్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

సరిపడా పని కల్పించాలి

రుద్రూర్: నేత కార్మికులకు సరిపడా పని కల్పించాలని చేనేత సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. బోధన్ చేనేత సహకార సంఘం 73వ మహాజన సభ రుద్రూర్ బ్రాంచ్ కార్యాలయంలో సోమవారం సంఘం అధ్యక్షుడు మోత్కురి నారాయణ అధ్యక్షతన నిర్వహించారు. సంఘంలో ఉత్పత్తి చేసిన బెడ్ షీట్లను టెస్కో ద్వారా కొనుగోలుకు చర్యలు చేపట్టాలన్నారు. సభలో డైరెక్టర్లు లోకం భూమయ్య, గంగుల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించాలి

బోధన్: బతుకమ్మ, దసరా, దీపావళి పండుగల నేపథ్యంలో ఎన్డీఎస్ఎల్ కార్మికులకు బకాయి వేతనాలు చెల్లించి ఆదుకోవాలని కార్మిక సంఘాల ప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం బోధన్ పట్టణ కేంద్రంలోని ఫ్యాక్టరీ ప్రధాన గేటు ఎదుట కార్మిక నాయకులు మాట్లాడారు. 2015 డిసెంబర్ 23న లేఆఫ్ ప్రకటించి ఫ్యాక్టరీ మూసివేయడంతో ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డామని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు కుమార స్వామి, రవి శంకర్‌గౌడ్, శ్రీనివాస్, బాలకృష్ణ, రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ హాస్టల్ వాచ్‌మన్‌పై ఫిర్యాదు



బోధన్: పట్టణ కేంద్రంలోని ఎస్సీ బాలుర (ఏ) హాస్టల్ వాచ్‌మన్ సాయిలు రాత్రి వేళ మద్యం సేవించి విద్యార్థులతో దురుసుగా వ్యవహరిస్తున్నాడని, వెంటనే విధుల నుంచి తొలగించాలని కోరుతూ సోమవారం బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతోను కలిసి ఏఐపీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు సాయి కుమార్ ఫిర్యాదు చేశారు. సబ్ కలెక్టర్ ఆఫీసు ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాచ్‌మన్ , మరో వి ద్యార్థి నాయకుడితో మద్యం సేవిస్తుండగా పట్టుకుని పోలీసులకు తెలిపామన్నారు.

జెన్‌కో ఆధ్వర్యంలోనే పవర్ ప్లాంటు నిర్మించాలి



బాల్కొండ: రామగుండంలో నిర్మిస్తున్న థర్మల్ పవర్ ప్లాంటును పూర్తిగా జెన్‌కో ఆధ్వర్యంలోనే నిర్మించాలని డిమాండ్ చేస్తూ జెన్‌కో ఉద్యోగులు సోమవారం జల విద్యుదుత్పత్తి కేంద్రం వద్ద నిరసన తెలిపారు. థర్మల్ ప్లాంటును సింగరేణి, జెన్‌కో భాగస్వామ్యంతో నిర్మించాలనే ఆలోచనను ప్రభుత్వం వెంటనే వెనక్కు తీసుకోవాలన్నారు.

ప్రకృతి రమణీయతకు నిలువుటద్దం సిద్దుల గుట్ట

- జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు

ఆర్మూర్: ప్రకృతి రమణీయతకు నిలువుటద్దంగా నవనాథ సిద్దుల గుట్ట ఉందని జిల్లా ఇన్‌చార్జి మంత్రి జూపల్లి కృష్ణారావు కొనియాడారు. ఆర్మూర్ పట్టణంలోని నవనాథ సిద్దుల గుట్టను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీతో కలిసి సోమవారం ఆయన సందర్శించారు. గుట్టపై గల నవనాథ సిద్దేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. సిద్దుల గుట్ట అభివృద్ధికి తమ ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. నవనాథ సిద్దుల గుట్ట అభివృద్ధి కమిటీ ప్రతినిధులు భారత్ గ్యాస్ సుమన్, అధికారులు, నాయకులు మార గంగారెడ్డి, వినయ్‌రెడ్డి, సాయిబాబా గౌడ్, పండిత్ పవన్ ఉన్నారు.



పూజలు నిర్వహిస్తున్న జూపల్లి కృష్ణారావు, వినయ్ రెడ్డి

విద్యార్థులకు మంచి భోజనం పెట్టాలి



విద్యార్థినితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి

మాక్లూర్: విద్యార్థులకు మంచి భోజనం పెట్టి విద్యా బోధన చేయాలని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్‌రెడ్డి సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలికి సూచించారు. సోమవారం ఎల్లా నాయక్‌తండాలోగల మినీ గురుకుల పాఠశాలను ఎమ్మెల్యే ఆకస్మికంగా తనిఖీ చేశారు. క్లాసులోకి వెళ్లి భోజన విషయమై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులను సొంత బిడ్డల్లా చూస్తూ విద్యాబోధన చేయాలన్నారు. అవసరమైన సౌకర్యాలను సమకూర్చటం తన బాధ్యత అన్నారు. తోటుపాట్లు ఉంటే తన దృష్టికి తేవాలన్నారు. అనంతరం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలన తనిఖీ చేశారు.

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి



కళాకృతులను పరిశీలిస్తున్న మున్సిపల్ కమిషనర్

ఆర్మూర్‌టౌన్: విద్యార్థులు ఉన్నత చదువులు చదివి మంచిస్థాయిలో నిలవాలని మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు పనికి రాని పదార్థాల నుంచి కళాకృతులను తయారు చేసి ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ బ్యాగులు వినియోగించవద్దన్నారు. స్వచ్ఛత హీ సేవలో చేపడుతున్న కార్యాక్రమాలను వివరించారు. సానిటరీ ఎస్సై గజానంద్, పర్యావరణ ఇంజినీర్ పూర్ణమౌళి, ప్రధానోపాధ్యాయుడు లక్ష్మీనర్సయ్య, తదితరులు పాల్గొన్నారు

పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలి

ఆర్మూర్‌టౌన్: అంగన్‌వాడీ కేంద్రాల్లో అందజేస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాజు అన్నారు. ఆర్మూర్ పట్టణంలోని మెడికల్ భవన్‌లో సోమవారం టీచర్స్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రం ఆధ్వర్యంలో పోషణ్ అభియాన్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. గర్భిణులకు సీమంతాలు, చిన్నారులకు అన్నప్రాశన చేశారు. ఇన్‌చార్జి సీడీపీవో జ్యోతి, కౌన్సిలర్ కొంతం మంజుల, సూపర్‌వైజర్లు వెంకటలక్ష్మి, నళిని పాల్గొన్నారు.

తాగునీటి సరాఫరాలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



మాట్లాడుతున్న డీఈ గంగారాం

మాక్లూర్: గ్రామాల్లో మిషన్ భగీరథ తాగునీటి సరఫరా విషయంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని మిషన్‌భగీరథ డీఈ గంగారాం హెచ్చరించారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన తాగునీటి సరాఫరా శిక్షణ కార్యక్రమానికి డీఈ గంగారాం హాజరై మాట్లాడారు. గ్రామ పంచాయతీల్లో పనిచేసే వాటర్‌మ్యాన్‌లు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ఎప్పటికప్పుడు నీటి ట్యాంకులను శుభ్రం చేయాలన్నారు. ప్రతి ఇంటికి తాగునీరు అందుతుందా లేదా అనేది తెలుసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీవో టి.శ్రీనివాస్, వాటర్‌మెన్ పాల్గొన్నారు.

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లిష్



పీవీఆర్ మల్టీప్లెక్స్ (ఆర్మూర్)

స్క్రీన్-1 –	దేవర (తెలుగు) – 9.30, 4.05 10.40, మత్తు వదలరా – 2 (తెలుగు) – 1.05, 7.40
స్క్రీన్-2 –	దేవర(తెలుగు)-11.00, 02.35, 6.10, 9.45
స్క్రీన్-3 –	దేవర (తెలుగు) – 8.00, 11.35, 3.10, 6.45, 10.20
స్క్రీన్-4 –	సత్యం సుందరం– 11.00, 02.40, 6.20, 10.00

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	దేవర పార్ట్-1 (తెలుగు)-9.10 12.20 3.40 7.00 10.20
స్క్రీన్-2	దేవర పార్ట్-1 (తెలుగు)- 1.30 7.30 10.40
స్క్రీన్-3	సత్యం సుందరం(తెలుగు)- 12.35 4.00 7.20 10.40

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	దేవర పార్ట్-1(తెలుగు)- 11.15 2.50 6.25 10.00
స్క్రీన్-3	మత్తువదలరా-02(తెలుగు)-12.30 3.00 6.00 9.00
స్క్రీన్-4	సత్యం సుందరం (తెలుగు) - 11.00 2.40 6.20 10.00
లలితామహల్	దేవర పార్ట్-1(తెలుగు)
దేవి	సత్యం సుందరం (తెలుగు)
నటరాజ్	దేవర పార్ట్-1(తెలుగు)
విజయ్	దేవర పార్ట్-1(తెలుగు)

మాంసం ధరలు

చికెన్	ధరలు (కిలోకు)		
		డ్రెస్డ్	200
		లైవ్	140
స్కిన్‌లెస్	240	మటన్	800

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	78,400	వెండి (కిలో)	94,500
22 క్యారెట్స్	72,335		

– నిజామాబాద్ బిజినెస్